



# కలం కౌంటర్

KALAM COUNTER TELUGU DAILY

తెలుగు దినపత్రిక

సంపుటి : 7 సంచిక : 229

పేజీలు : 4 వెల రూ.4/-

**Circulated by :** Krishna, Guntur, Prakasam, Nellore, West Godavari, Khammam, Hyderabad, Chittor

ఆదివారం 21 జనవరి 2024


# ఏజన్సీలో లేటరైట్ తవ్వకాల ముసుగులో బాక్సైట్ తవ్వకాలు

● తవ్విన బాక్సైక్ భారతీ సిమెంట్ కు తరలింపు ● ఉత్తరాంధ్రను మింగేస్తున్న వైసీపీ మాఫియా ● నిత్యవసర సరుకుల ధరల పెంపుతో పేదల నడ్డి విరిచిన ప్రభుత్వమిది ● గిరిజనులకు 16 సంక్షేమ పథకాలు రద్దుచేసి మళ్ళీ జగన్ నా ఎస్టీలు అంటాడు ● టీడీపీ వచ్చాక గిరిజనుల సంక్షేమానికి ప్రత్యేక ప్రణాళిక ● మా ప్రభుత్వం రాగానే జీవో నం.3 పునరుద్ధరణ ● అరకు రా..కదలిరా బహిరంగ సభలో టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ●చంద్రబాబు సమక్షంలో పార్టీలో చేరిన పలువురు సర్పంచులు, ఎంపీటీసీలు







**అరకు,కలంకౌంటర్ :** ఏజన్సీ ప్రాంతంలో లేటరైట్ తవ్వకాల పేరుతో సీఎం జగన్ బాక్సైట్ తవ్వకాలు జరుపుతున్నారని టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు మండిపడ్డారు. ఉత్తరాంధ్రను వైసీపీ మాఫియా మింగేసిందని విమర్శించారు. నిత్యావసర సరుకుల ధరల పెంపుతో పేదల నడ్డి విరిచిన జగన్ టీడీపీ హయాంలో గిరిజనులకు అమలు చేసిన 16 సంక్షేమ పథకాలను రద్దు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. టీడీపీ %--% జనసేన ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గిరిజనుల సంక్షేమానికి ప్రత్యేక ప్రణాళిక రూపొందిస్తామని హామీ ఇచ్చారు. జీవో నం.3 రద్దుపై జగన్ నోరుమెదపలేదని, తమ ప్రభుత్వం రాగానే జీవో నం.3ను పునరుద్ధరిస్తామని స్పష్టం చేశారు. అల్లూరి సీతారామరాజు మన్యం జిల్లాలోని అరుకులో శనివారం 'రా...కదలిరా' బహిరంగ సభను నిర్వహించారు. ఈ సభలో చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ...."ఐదేళ్లలో గిరిజనులకు జగన్ రెడ్డి చేసిందేంటి.? అరకు ప్రకృతి రమణీయతకు, ప్రశాంతతకు నిలయం. ఎక్కడ చూసినా కాఫీ తోటలతో పచ్చని పంటలతో అందంగా ఉంటుంది. బంగారం పండించే భూములున్నాయి.. కానీ పంటలకు గిట్టుబాటు ధరలు రాకుండా చేస్తున్నారు.

**గంజాయిని ప్రమోట్ చేస్తోన్న వైసీపీ..** అరకు కాఫీని ప్రపంచానికి పరిచయం చేయాలి..ఎన్నో కాఫీలు ఉన్నా.. అరకు కాఫీకి ప్రత్యేకత ఉంది. నేను సీఎంగా ఉన్న సమయంలో దావోస్?లో కూడా అరకు కాఫీని పరిచయం చేశా. భవిష్యత్తులో అరకు కాఫీని ప్రపంచం మెంత్తానికి తీసుకెళ్తాం. మనం అరకు కాఫీని ప్రమోట్ చేస్తే.. వైసీపీ గంజాయిని చేస్తోంది. అరకు కాఫీలో మంచి రుచి, గుణాలే ఇక్కడ ప్రజల్లోనూ. ఉంది. దావోస్ లో కూడా అరకు ను మనం ప్రమోట్ చేశాం. ముంబైలో అరకు కాఫీ సెంటర్ ఏర్పాటు చేస్తా. రైతులకు గిట్టుబాటు ధర ఇస్తే ఏ రైతులైనా చెప్పిన పంట వేస్తారు. గిట్టుబాటు ధర లేకుండా రైతులు పెడదారి పట్టే పరిస్థితి వచ్చింది.

**గిరిజనుల ద్రోహి జగన్..** యువత నిర్వీర్యం అయిపోతోంది. యువతను ప్రోత్సహిస్తే ప్రపంచాన్ని జయిస్తారు. సాంకేతికను సక్రమంగా వినియోగించుకుంటే ఏదైనా చేయవచ్చు. ఈ ప్రభుత్వం గిరిజన వ్యతిరేక, పొట్టగొట్టే ప్రభుత్వం. మీరు జగన్ ని నమ్మితే నమ్మించి గొంతు కోసి మోసం చేశారు. ఈ ప్ర భుత్వంలో గిరిజనులకు ఎలాంటి న్యాయం జరగలేదు. ఒకప్పుడు గిరిజనులలో ఒక చైతన్యం తీసుకురావలని 'చైతన్యం' అనే పేరు పెట్టి గిరిజనుల సంక్షేమనికి నాంది పలికిన పార్టీ టీడీపీ. గిరిజనుల కోసం గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేసి గిరిజనుల్లోనే ఉపాధ్యాయ నియామకాలను ఎన్టీఆర్ చేశారు. గిరిజనులనే నియమించాలన్న ఉద్ధేశ్యంతో 2003లో జీవో నెం.3 తీసుకువచ్చా..కానీ జగన్ రెడ్డి దాన్ని రద్దు చేశారు. ఇది గిరిజనులకు అన్యాయం కాదా? గిరిజనుల పొట్టకొట్టడం కాదా? ఐదేళ్లవుతున్నా జాబ్ క్యాలెండర్ ఇవ్వలేదు. సామాజిక న్యాయమని అంబేద్కర్ విగ్రహం పెట్టి..సామాజిక న్యాయం చేస్తున్నానని జగన్ గొప్పలు చెప్పుకుంటున్నాడు. సామాజిక న్యాయం చేస్తున్నప్పుడు జీవో నెం.3 ఎందుకు రద్దు చేశావో చెప్పు?

**16 సంక్షేమ పథకాలు గిరిజనులకు రద్దు..** జగన్ అధికారంలోకి వచ్చాక గిరిజనులకు ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టలేదు. ప్రత్యేకంగా గిరిజనుల కోసం ప్రవేశపెట్టిన 16 పథకాలు రద్దు చేశారు. గిరిజన విద్యార్థులు చదువుకోవడం జగన్ కు ఇష్టం లేదు.. అందుకే 'ఎన్టీఆర్ విద్యోన్నతి' పథకం రద్దు చేశారు. ఐఎఎస్, ఐపీఎస్, ఐటీలో కోచింగ్ లు ఇప్పించి గిరిజనులను ముందుకు నడిపించాం. విదేశాలలో ఎక్కడ చదువుకోవాలన్నా స్కాలర్ షిప్ ఇచ్చాం. నైపుణ్యం కోసం శిక్షణా కేంద్రాలు ఏర్పాటు చేస్తే జగన్ తొలగించారు. గిరిపుత్రిక కళ్యాణ పథకం, ఫుడ్ బాస్కెట్, బెస్ట్ అవెలబుల్ స్కూళ్లు రద్దు చేశారు. ట్రైకార్ ద్వారా కేంద్రం నుంచి వచ్చే రుణాలు సద్వినియోగం చేసుకోలేదు. గిరిజనులు విష జ్వరాల బారినపడకుండా ఇచ్చే దోమతెరలు కూడా రద్దు చేశాడు. పేదల ఆదాయం పెంచి ఖర్చు తగ్గించాల్సిందిపోయి రక్తం తాగుతున్నారు. గిరిజనల ఇళ్లకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ను జగన్ పట్టణ ప్రాంతాల్లో తీసేశారు. గ్రామీణ ప్రాంతాల్లో నిబంధనలు పెట్టి కోతలు విధిస్తున్నారు. మొబైల్, ఫీడర్ అంబులెన్సులను టీడీపీ తెచ్చింది. 50 ఏళ్లకే పింఛన్ ఇచ్చిన ఘనత టీడీపీది. కానీ జగన్ 45 ఏళ్లకే ఇస్తానన్నారు ఇచ్చాడా.? ఉచితంగా ఇళ్లు కడతానని ఒక్క ఇల్లు కట్టలేదు. గిరినెట్ ద్వారా రూ.90 కోట్లతో

- 3లో

# వైఎస్ఆర్ ఆశయాల కోసమే కాంగ్రెస్‌లో చేరా : వైఎస్ షర్మిల



**కడప,కలంకౌంటర్ :** రాజశే ఖర్‌రెడ్డి ఆశయాల కోసమే కాంగ్రెస్ పార్టీలో చేరానని వైఎస్ షర్మిల తెలిపా రు. ఏపీ పీసీసీ అధ్యక్షురాలిగా ఆదివారం బాధ్యతలు స్వీకరించనున్న నేపథ్యం లో శనివారం సాయంత్రం ఇడుపుల పాయ లోని వైఎస్ఆర్ సమాధి వద్ద ఆమె నివాళులర్పించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ తండ్రి ఆశీర్వాదం కోసమే ఇడుపులపాయ వచ్చా. రాజశేఖర్‌రెడ్డికి కాంగ్రెస్, ఆ పార్టీ సిద్ధాంతాలంటే ప్రాణంతో సమానం. వాటి కోసం ఎంతదూరమైనా వెళ్లేవారు. మన దేశంలో సెక్యులరిజం అనే పదానికి అర్థమే లేకుండా పోయింది. రాజ్యాంగానికి గౌరవం లేదు. కాంగ్రెస్ సిద్ధాంతాలు నిలబడాలి, దేశానికి మంచి జరగాలనే కాంగ్రెస్‌లో చేరా. రాహుల్‌గాంధీని ప్రధానిని చేసేంత వరకు మా పోరాటం ఆగదని తెలిపారు. మాజీ మంత్రి రఘువీరారెడ్డి మాట్లాడుతూ కొన్ని పార్టీలు బానిసలు కావొచ్చు. కానీ, రాష్ట్రంలో కాంగ్రెస్ బానిస కాదన్నారు. రాహుల్ గాంధీని ప్రధానిని చేసే వరకు అందరం కలిసి పనిచేస్తామన్నారు. సీనియర్‌నేత కేవీపీ రామచంద్రరరావు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి దిక్సూచిలా వైఎస్ఆర్ పనిచేశారు. పేదల కోసం అనేక సంక్షేమ పథకాలు తీసుకొచ్చారు. ఆయన ఆశయాల కోసం, రాహుల్‌గాంధీని ప్రధానిగా చూసేందుకే షర్మిల కాంగ్రెస్‌లోకి వచ్చారని వివరించారు. ఈ సందర్భంగా షర్మిల సమక్షంలో మాజీ మంత్రి అహ్మదుల్లా కాంగ్రెస్‌లో చేరారు. ఏపీ పీసీసీ అధ్యక్షురాలిగా నియమితులైన తర్వాత తొలిసారి కడప జిల్లాకు విచ్చేసిన షర్మిలకు కాంగ్రెస్ నేతలు, అభిమానులు ఘనస్వాగతం పలికారు. సీనియర్‌నేతలు శైలజానాథ్, తులసిరెడ్డి, గౌతమ్, అహ్మదుల్లా తదితరులు స్వాగతం పలికిన వారిలో ఉన్నారు.

# రామేశ్వరంలోని పురాతన రామనాథ ఆలయంలో మోదీ ప్రత్యేక పూజలు

●అగ్నితీర్థం బీచ్‌లో పుణ్యస్నానమాచరించిన ప్రధాని మోదీ ● గుడిలో జరిగిన భజన కార్యక్రమంలోనూ పాల్గొన్న ప్రధాని ● కొన్ని రోజులుగా రాముడి జీవితంతో ముడిపడి ఉన్న ఆలయాలను సందర్శిస్తోన్న మోదీ

**న్యూఢిల్లీ, కలంకౌంటర్ :** అయోధ్య రామమందిరం ప్రాణప్రతిష్ఠకు ముందు ప్రధాని నరేంద్రమోదీ ఈ రోజు రామేశ్వరంలోని పురాతన శివాలయ ప్రాంగణంలోని రామనాథస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అంతకుముందు అగ్నితీర్థం బీచ్‌లో పుణ్యస్నానాలు ఆచరించారు. సముద్ర స్నానం అనంతరం ఇక్కడి తీర్థ బావుల జలాలను ఒంటిపై పోసుకున్నారు. రుద్రాక్షమాల ధరించిన మోదీకి రామనాథస్వామి ఆలయ పూజారులు సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. గుడిలో జరిగిన భజన కార్యక్రమంలోనూ ప్రధాని పాల్గొన్నారు. రామనాథపురం జిల్లాలోని రామేశ్వరం ద్వీపంలో ఉన్న ఈ శివాలయానికి రామాయణంతో సంబంధం ఉంది. ఇక్కడి శివలింగాన్ని శ్రీరాముడు ప్రతిష్ఠించాడని ప్రతీతి. సీతారాములు ఇక్కడ శివుడిని ప్రార్థించారని చెబుతారు. తిరుచ్చిరాపల్లి జిల్లాలోని శ్రీ రంగనాథస్వామి ఆలయంలో పూజల అనంతరం ఎయిర్ ఫోర్స్ హెలికాప్టర్ ద్వారా ఇక్కడికి చేరుకున్న ప్రధాని మోదీకి బీజేపీ కార్యకర్తలు, స్థానిక ప్రజలు ఘనస్వాగతం పలికారు. కాగా, ప్రధాని



మోదీ గత కొన్ని రోజులుగా దేశంలోని వివిధ ప్రాంతాల్లో రాముడి జీవితంతో ముడిపడి ఉన్న ఆలయాలను సందర్శిస్తున్నారు.

# ఖైరతాబాద్ హనుమాన్ ఆలయాన్ని శుభ్రం చేసిన గవర్నర్ తమిళిసై



**తెలంగాణ, కలంకౌంటర్ :** తెలంగాణ గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ ఖైరతాబాద్‌లోని హనుమాన్ ఆలయ ప్రాంగణాన్ని శుభ్రం చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ ఇచ్చిన స్వచ్ఛ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఆమె హనుమాన్ ఆలయాన్ని పరిశుభ్రం చేశారు. అయోధ్యలో శ్రీరామమందిరం ప్రాణప్రతిష్ఠ సందర్భంగా దేశవ్యాప్తంగా ఉన్న ఆలయాలను శుభ్రం చేయాలని దేశ ప్రజలకు ప్రధాని మోదీ పిలుపునిచ్చారు. జనవరి 22 నాటికి దేశంలోని అన్ని పుణ్యక్షేత్రాలు, దేవాలయాలను శుభ్రం చేయాలని, స్వచ్ఛతా ప్రచారాన్ని నిర్వహించాలని అన్నారు. ఈ నేపథ్యంలో గవర్నర్ తమిళిసై ఖైరతాబాద్ హనుమాన్ ఆలయాన్ని సందర్శించారు. ప్రాంగణాన్ని శుభ్రం చేసి లక్ష్మణ సమేత సీతారాములను దర్శించుకున్నారు. నవగ్రహ ప్రదక్షిణ చేశారు. ఇందుకు సంబంధించిన ఫోటోలను గవర్నర్ తమిళిసై తన ఎక్స్ అకౌంట్ ద్వారా పోస్ట్ చేశారు.



## శ్రీరాములు వారి జెండాలను పంపిణీ చేసిన గర్రె రామారావు



**కారంపూడి (పల్నాడు జిల్లా),కలంకౌంటర్ :** కారంపూడి పట్టణం లో శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవాలయం వద్ద ఈనెల 22న అయోధ్యలో జరిగే శ్రీరాముల వారి ప్రతిష్ట సందర్భంగా కారంపూడి పట్టణంలో 200 జెండాలను దాత గర్రె రామారావు చేతుల మీదుగా ఇంటింటికి శ్రీరాముల వారి జెండా లు పంపిణీ చేశారు.

## మండల పరిషత్ సమావేశంలో ఉప్పాల హారిక, రాము





**గూడూరు( కృష్ణా జిల్లా),కలంకౌంటర్ :** గూడూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయం లో మండల పరిషత్ అధ్యక్షులు సంగా మధు సుదన్ రావు ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన పెడన నియోజకవర్గం వైస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కర్త ఉప్పాల రాము , కృష్ణ జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఉప్పాల హారిక సర్వసభ్య సమావేశం లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గూడూరు సర్పంచ్ లింగం సులోచన రాణి , స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ కారుమంచి కామేశ్వరరావు , వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు గోరిపర్తి రవికుమార్ , వైస్ ఎంపీపీ నేతల కుటుంబరావు , గంగాధరరావు , కో ఆప్షన్ సభ్యులు కరిముల్లా , గూడూరు మండలంలోని సర్పంచులు, ఎంపీటీసీలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఆనందంగా వాడ వాడల జన్మదిన వేడుకలు...



**మల్కాపురం,కలంకౌంటర్ :** ఆపదలో ఆదుకోవడం అండగా నిలబడడం రాజకీయం లేకుండా చెప్పాల్సిన చేయాల్సిన పని ముక్కుసూటిగా చేయడం అతని పద్ధతి. మరి అలాంటి నాయకుడు జన్మదిన వేడుకలు అందరికీ ఆనందమే. పశ్చిమ నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్త ఆడారి ఆనంద్ కుమార్ జన్మదిన వేడుకల సందర్భంగా వాడవాడలా పలువురు కార్పొరేటర్లు నాయకులు ఎక్కడికక్కడ కేకులు కట్ చేసి చీరల పంపిణీ నిర్వహించారు. శ్రీహరిపురం లో జరిగిన కార్యక్రమంలో వార్డు అధ్యక్షుడు ఆడారి హరీష్ అధ్యక్షతన భారీ సన్మానం ఆనంద్ కుమార్ కు నిర్వహించగా తనపై చూపిస్తున్న మీ అందరి అభిమానానికి రుణపడి ఉంటానని స్పష్టం చేశారు. కార్యక్రమంలో వార్డు కార్పొరేటర్లు వార్డు అధ్యక్షులు సీనియర్ నాయకులు భారీగా కార్యకర్తలు పాల్గొన్నారు.

## సింహాద్రి అప్పన్నను దర్శించుకున్న వారణాసి ప్రధాన అర్చకులు....



**సింహాచలం,కలంకౌంటర్ :** సింహాద్రి అప్పన్న ను శనివారం వారనాసి..కాశీ విశ్వనాధుని ఆలయ ప్రధాన అర్చకులు ఓం ప్రకాష్ మిశ్రా, అర్చకులు డాక్టర్. థక్ నారాయణ్, చిల్లా అన్నపూర్ణ ప్రసాద్ , చిల్లా జయరామ్ శాతులు. దర్శించుకున్నారు. వీరికి ఆలయ అధికారులు భ్రమరాంబ పర్యవేక్షణ అధికారి రమణ. ధర్మకర్త ల మండలి సభ్యుడు గంట్లశ్రీను బాబు, పి అర్ ఒ నాయుడు సాదర స్వాగతం పలికారు. తదుపరి స్వామి వారి దర్శనము అనంతరము వేద పండితులచే వేద ఆశీర్వచనం స్వామివారి ప్రసాదాలను అందించారు.

## అవగాహనతోనే ప్రమాదాల నివారణ

● ఇంచార్జి కలెక్టర్ కె.ఎస్. విశ్వనాధన్





**విశాఖపట్నం,కలంకౌంటర్ :** అవగాహనతోనే రహదారి ప్రమాదాలను నివారించవచ్చునని ఇంచార్జి కలెక్టర్ కె.ఎస్. విశ్వనాధన్ తెలియజేశారు. శనివారం నగరంలోని కాళీ మాత గుడి వద్ద రహదారి భద్రత మాసోత్సవాలని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 72 శాతం పైగా ప్రమాదాలు, 76 శాతం పైగా మరణాలు అదిక వేగంతో వెళ్ళడం వల్ల, అంతేకాకుండా 5% ప్రమాదాలు, మరణాలు రాంగ్ రూటులో వెళ్ళడం వల్ల, 2% ప్రమాదాలు, మరణాలు మద్యం సేవించి వాహనాలను నడపడం వల్ల, 1.5 % సెల్ ఫోను మాట్లాడుట వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. రీజినల్ జాయింట్ ట్రాన్స్పోర్టు కమీషనర్ వడ్డీ సుందర్ మాట్లాడుతూ మిషన్ మోడ్ లో ఈ కార్యక్రమాన్ని తీసుకువెళ్లాలని, ఫోనులో మాట్లాడుతూ వాహనాన్ని నడపవద్దని, డ్రైవర్లు ఎప్పటికప్పుడు వైద్య పరిక్షలు చేయించుకోవాలని అయన తెలియజేశారు.డి.టి.సి రాజ రత్నం మాట్లాడుతూ రహదారి భద్రతా మాసోత్సవాలలో భాగంగా డ్రైవర్లకు, విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు, డ్రైవర్లకు వైద్య పరిక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు .రహదారి భద్రత పై ముద్రించిన కరపత్రాలు,పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏ.డి.సి.పి జి.శ్రీనివాసరావు, ఏ.సీ.పి రాజీవ్ కుమార్, ఆర్.టి.ఓ.లు ఆర్.సి.ఎచ్.శ్రీనివాస్, రాం కుమార్, మోటారు వాహన తనిఖీదారులు, ఆర్.టి. ఏ సిబ్బంది, యంగ్ ఇండియా ప్రతినిధులు పాల్గొన్నారు.

## 'కోవర్టు కేశినేని నాని' : బుద్దా వెంకన్న

**విజయవాడ,కలంకౌంటర్ :** తెలుగుదేశం పార్టీకి రాజీనామా చేసి వైసీపీలో చేరిన కేశినేని నానిపై బుద్దా వెంకన్న మరోమారు విమర్శలు గుప్పించారు. కేశినేని నాని కోవర్టు అని తాను గతంలోనే చెప్పానని గుర్తుచేశారు. ఆయన కోవర్టనే విషయం తెలియక టీడీపీ అధినేత చంద్రబాబు గౌరవించారని చెప్పారు. కోవర్టు అని తెలుసు కాబట్టే కేశినేని నానిని జగన్ గౌరవించారని విమర్శించారు. ఈమేరకు శనివారం బుద్దా వెంకన్న ఓ వీడియో ట్వీట్ చేశారు. అప్పుడు.. ఇప్పుడు అనే క్యాప్షన్ తో గతంలో కేశినేని నానిని చంద్రబాబు ఎలా మర్యాదగా చూసుకున్నారో వీడియోలో చూపించారు. సతీసమేతంగా ఆలయ దర్శనం తర్వాత చంద్రబాబు బయటకు వస్తుండగా కేశినేని నాని దూరంగా ఎక్కడో ఉండడం వీడియోలో కనిపించింది. అయితే తన పక్కన ఉన్న సెక్యూరిటీ సిబ్బందికి చెప్పి కేశినేని నానిని చంద్రబాబు దగ్గరకు పిలిపించుకోవడం కనిపిస్తోంది. దూరంగా ఉన్న వ్యక్తిని పిలిపించుకుని చంద్రబాబు తన పక్కన చోటిచ్చి గౌరవించారని బుద్దా వెంకన్న చెప్పారు. ప్రస్తుతం కేశినేని నానిని జగన్ అగౌరవించిన తీరును మరో వీడియోలో వెంకన్న చూపించారు. ముఖ్యమంత్రి జగన్ ను కలిసి కేశినేని నాని బొకే ఇచ్చి నమస్కరించడం, ఆ బొకేను ఎడమచేతితో అందుకుని వెంటనే పక్కన ఉన్న సెక్యూరిటీ సిబ్బందికి ఇవ్వడం వీడియోలో కనిపిస్తోంది. ఆ తర్వాత అక్కడే ఉన్న మరో నేతను జగన్ ఆప్యాయంగా తట్టడం కనిపించింది. ఇదీ కేశినేని నానికి జగన్ ఇచ్చిన మర్యాద అన్నట్లుగా బుద్దా వెంకన్న ఈ వీడియోను ట్వీట్ చేశారు.

## టి ఆర్ ఆర్ కళాశాలలో స్ట్రాంగ్ రూములను పరిశీలించిన కలెక్టర్ హరి నారాయణన్



**కందుకూరు,కలంకౌంటర్ :** త్వరలో రాబోయే అసెంబ్లీ ,పార్లమెంటు ఎన్నికలకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు పటిష్టంగా చేయాలని కలెక్టర్ ఎం .హరి నారాయణన్ సంబంధిత అధికారులకు సూచించారు. శనివారం కందుకూరు నియోజకవర్గానికి సంబంధించి ఈవీఎంలను భద్రపరచడం ,ఈవీఎంల ర్యాండమైజేషన్, డిస్ట్రిబ్యూషన్ కేంద్రం కోసం టి ఆర్ ఆర్ గవర్నమెంట్ జూనియర్ కళాశాలలో భవనాలను కలెక్టర్ పరిశీలించారు .నిబంధనలకు అనుగుణంగా కళాశాలలో అనువుగా ఉండే గదులను ఈ వి ఎం ల కోసం ఎంపిక చేసుకుని వినియోగించుకోవాలన్నారు. అలాగే నియోజకవర్గంలో పోలింగ్ కేంద్రాలుగా వినియోగించే పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలలోఅన్ని మౌలిక సదుపాయాలు లేని చోట త్రాగునీరు, టాయిలెట్, విద్యుత్, లైట్లు, ఫ్యాన్లు, రాంపులు 31వ తేదీ నాటికి పూర్తిస్థాయిలో ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఈనెల 22వ తేదీన తుది ఓటర్ల జాబితా ప్రచురితం చేయాలన్నారు. ఈనెల 25వ తేదీన జాతీయ ఓటర్ల దినోత్సవం ఘనంగా జరపాలన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రం పరిధిలో, మండల, నియోజకవర్గ, జిల్లా కేంద్రాల లో నిర్వహించి ఓటర్ల ప్రతిజ్ఞ తీసుకోవాలన్నారు. అలాగే అన్ని కళాశాలలో జాతీయ ఓటర్ల దినోత్సవం నిర్వహించి యువత చేత ప్రతిజ్ఞ చేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ విద్యాధరి, బ్రహ్మయ్య, మున్సిపల్ కమిషనర్ మనోహర్ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ నాగేశ్వరరావు ,రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు. రాళ్లపాడు రిజర్వాయర్ కింద రాళ్లపాడు, సాయి పేట తదితర గ్రామాలలో ఆరుతడి పంటల కు మీరు విడుదల చేయాలని వరికూటి కృష్ణారెడ్డి తో పాటు మరికొందరు రైతులు సబ్ కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ హరి నారాయణన్ ను కలిసి వినతి పత్రం అందజేశారు. త్రాగునీటి అవసరాలను దృష్టిలో పెట్టుకొని ఇరిగేషన్ అధికారులతో చర్చించి తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనంతరం కందుకూరు ఎమ్మెల్యే మానుగుంట మహీధర్ రెడ్డి నియోజకవర్గంలోని సమస్యలపై అభివృద్ధి కార్యక్రమాలపై జిల్లా కలెక్టర్ తో సబ్ కలెక్టర్ కార్యాలయంలో చర్చించారు.

## మనందరి లక్ష్యం వై నాట్ 175 : హెూంమంత్రి తానేటి వనిత



**కొవ్వూరు,కలంకౌంటర్ :** ఆంధ్రప్రదేశ్‌లో రెండోసారి ప్రభుత్వం ఏర్పాటు చేయడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి వ్యూహాలు రచిస్తున్నారని రాష్ట్ర హెూం మరియు విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి డాక్టర్ తానేటి వనిత తెలిపారు. దీనిలో భాగంగానే కొవ్వూరు నుంచి తమను గోపాలపురం నియోజకవర్గానికి, గోపాలపురం ఎమ్మెల్యే తలారి వెంకట్రావును కోవ్వూరు నియోజకవర్గానికి మార్పులు చేస్తూ ఇన్ చార్జ్ లుగా నియమించారన్నారు. శనివారం కొవ్వూరు క్యాంపు కార్యాలయంలో జరిగిన ద్వారకా తిరుమల మండలం ఎంపీపీ వెంకన్నబాబు ఆధ్వర్యంలో 30 కార్లతో వచ్చిన నాయకులు మర్యాద పూర్వకంగా కలిసిన వేళ ఈ వ్యాఖ్యలు చేశారు. ఇదే సందర్భంలో కొవ్వూరు నియోజకవర్గానికి చెందిన నాయకులు బాధాతప్త హృదయంతో వీడ్కోలు పలకడం గమనార్హం.. ఈ సందర్భంగా హెూంమంత్రి పదవిలో పుట్టినిల్లు అయిన గోపాలపురం నియోజకవర్గానికి పంపిస్తున్నామని.. రాబోయే ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో గెలిపించి హెూంమంత్రి పదవికి మించిన స్థాయిలో ఆశీర్వదించాలని కొవ్వూరు నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు కోరారు. ఈ సందర్భంగా హెూంమంత్రి తానేటి వనిత మాట్లాడుతూ రాజకీయాలు, పదవులు శాశ్వతం కాదని, చేసిన మంచి పనులు మాత్రమే శాశ్వతమన్నారు. కష్టకాలంలో వెన్నంటి ఉన్న నాయకులు, కార్యకర్తల అందించిన తోడ్పాటు, సేవలు ఎన్నటికీ మర్చిపోలేమన్నారు. అందరి ఆదరాభిమానాలు ఎప్పటికీ అలాగే ఉండాలని కోరుతూ కృతజ్ఞతలు తెలిపారు. కొవ్వూరు, గోపాలపురం నియోజకవర్గాలతో తనకున్న అనుబంధాన్ని గుర్తుచేశారు. 2012లో వైఎస్సార్సీపీలో జాయిన్ అయ్యి 2013లో కొవ్వూరు నియోజకవర్గానికి వచ్చామని గుర్తు చేశారు. నియోజకవర్గాల్లో అక్కడక్కడా చిన్న చిన్న మనస్పర్థలు ఉన్నా అంతిమంగా పార్టీని గెలిపించడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. వై నాట్ 175 నినాదంతో ముందుకెళ్తున్న ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి రాష్ట్రంలో ఇప్పుడున్న సిట్టింగుల పని తీరుపై పలు సంస్థలతో సర్వేలు నిర్వహించి వాటి ఫలితాల ఆధారంగా అభ్యర్థుల విషయంలో మార్పులు చేశారన్నారు. జగనన్న తీసుకున్న నిర్ణయంతో అందరూ ఏకీభవించి అందరూ సమిష్టి కృషి చేసి గోపాలపురం నుంచి తనను, కొవ్వూరు నియోజకవర్గం నుంచి తలారి వెంకట్రావు గెలిపించాలని హెూంమంత్రి తానేటి వనిత కోరారు. కార్యక్రమంలో కొవ్వూరు, గోపాలపురం నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రేపల్లె రైలుమార్గం కి ముందడుగు..

● మచిలీపట్నం ఎంపీ కిఅభినందనలు ● కృష్ణాజిల్లా జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి లంకిశెట్టి బాలాజీ



**మచిలీపట్నం,కలంకౌంటర్ :** ఎంతోకాలంగా కృష్ణ గుంటూరు జిల్లా ప్రజలు ఎదురుచూస్తున్న రేపల్లె రైలు మార్గం ఏర్పాటు కోసం డీటెయిల్ ప్రాజెక్ట్ రిపోర్ట్ను పంపాలని కృష్ణా జిల్లా కలెక్టర్ ను హెూం శాఖను రైల్వే శాఖను ఆదేశిస్తూ కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేశాయి.ఈ మేరకు శుక్రవారం రాత్రి జిల్లా కేంద్రం మచిలీపట్నానికి ఆదేశాలు అందాయి.మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు శ్రీ బాలశౌరి కృషితో రేపల్లె రైలు మార్గానికి అంకురారపాణ జరగటం అభినందనీయమని కృష్ణ జిల్లా జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి లంకిశెట్టి బాలాజీ అన్నారు.శనివారం మచిలీపట్నంలో లంకిశెట్టివిలేకరులతో మాట్లాడుతూ ఎందరో మంత్రులు ఎందరో ఎంపీలు చేయలేని పనిని బాలసౌరి చిత్తశుద్ధితో ప్రజల కోసం చేసిన కృషి ఫలించిందని బాలాజీ అన్నారు.బాడిగ రామకృష్ణ ఎంపీ కృషివల్ల గతంలో నాలుగు రైళ్లు మచిలీపట్నం నుండి ఏర్పడటం వలన ప్రజలకు సౌకర్యవంతంగా ఉందని అన్నారు. మచిలీపట్నం రైల్వే స్టేషన్ లో లిఫ్ట్ కోసం తన నిధుల నుండి 50 లక్షలురూపాయలు కేటాయించినందుకు కూడా బాలాజీ ధన్యవాదలుతెలియజేశారు.రేపల్లె రైలు మార్గం ఏర్పాటు చేయడం ద్వారా కృష్ణ గుంటూరు జిల్లా ప్రజల సుదీర్ఘకాలం పోరాటానికి ఫలితం దక్కింది అన్నారు.బాలశౌరి నాయకత్వానికి పనితనానికి పోరాట పటిమకు రేపల్లె రైలు మార్గం ఒక ఉదాహరణ అని బాలాజీ అన్నారు. మచిలీపట్నంలో మెడికల్ కాలేజ్ ఏర్పాటు కోసం , భోగారాజు పట్టాభిసీతారామయ్య స్మారక భవన నిర్మాణం కోసం యూనియన్ బ్యాంక్ నుండి 40 కోట్ల రూపాయలు నిధులు తీసుకురావడం బాలసోరి చేసిన అభివృద్ధి పనికి తార్కనాలని బాలాజీ అన్నారు.బాలశౌర్ ఎక్కడ ఉంటే అభివృద్ధి అక్కడేనని ఆయన నిరూపించారని బాలాజీ అన్నారు.రేపల్లె రైలు మార్గం ఏర్పాటు అయినట్లు అయితే మచిలీపట్నం అనుహ్య ముగా అభివృద్ధి చెందుతుందని బాలాజీ అన్నారు.రాజకీయాలకు అతీతంగా ఉభయ జిల్లాల ప్రజా ప్రతినిధులు అందరూ రైలు మార్గం ఏర్పాటు చేసే వరకు సమిష్టిగా కృషి చేయాలని,ఏ విధమైన అడ్డుపుల్లలువేయటానికి వీలులేదని బాలాజీ అన్నారు.

## ఉపాధ్యక్షుడు గా అయోధ్య రామారావు



**మచిలీపట్నం,కలంకౌంటర్ :** కృష్ణాజిల్లా ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షుడు గా కంకిపాడు కు చెందిన ప్రముఖ వ్యాపార వేత్త మారం వెంకట అయోధ్య రామారావు ని నియమించి నట్లు కృష్ణా జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు సన్నిధి నాగ సాయి శ్రీనివాస్ (సాయి) ఒక ప్రకటనలో తెలిపారు.

## మున్సిపల్ కార్యాలయంలో హ్యాండ్ వాష్ స్టేషన్ ను ప్రారంభించిన కమిషనర్



**కందుకూరు,కలంకౌంటర్ :** కందుకూరు మున్సిపల్ కార్యాలయం నందు మెప్మా అధ్వారాయం లో హ్యాండ్ వాష్ స్టేషన్ ఏర్పటు చెయ్యడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథి మున్సిపల్ కమిషనర్ ఎస్ మనోహర్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ చేతుల పరి శుభ్రత గురించి వివరించారు. చేతులు ఎల్లప్పుడు పరి శుభ్రం గా ఉంచుకోవాలి మన చేతుల్లో మన ఆరోగ్యం ఉంధీ అని తెలియ చేసారు. మున్సిపల్ ఆఫీస్ కి వచ్చే వారందరికీ చాల ఉపయోగపడుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమం లో మెప్మా సీఎంమ్ ఇంగర్సల్ బాబు,మున్సిపల్ పట్టణ ప్రణాళిక అధికారి, మేనేజర్, ఆర్వో,మెప్మా సి ఓ, కందుకూరు పట్టణ ఆర్పీలు లు పాల్గొన్నారు.

## పుష్య పౌర్ణమి సందర్భంగా అరుణాచలానికి స్పెషల్ బస్



**కందుకూరు,కలంకౌంటర్ :** కందుకూరు పరిసర ప్రాంత ప్రయాణికులకు,భక్తులకు కందుకూరు ఆర్టీసీ డిపో మేనేజర్ పెద్దన్న శెట్టి నూతన సంవత్సర సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన సంవత్సర మొదటి పౌర్ణమి (పుష్య పౌర్ణమి) సందర్భంగా తేదీ 23/ 1 /2024 సాయంత్రం 8 గంటలకు కందుకూరు నుండి అరుణాచలమునకు ప్రత్యేక బస్సు బయలుదేరునని తెలిపారు. ఈ యాత్ర నందు తిరుత్తిని, తిరువల్లూరు, విష్ణుకంచి, శివకంచి, కంచి కామాక్షమ్మ , అరుణాచలం గిరి ప్రదక్షణ మరియు దర్శనము, గోల్డెన్ టెంపుల్, మొదలగు పుణ్యక్షేత్రములను దర్శించుకొనవచ్చునని అన్నారు. టికెట్ ఒకరికి భోజనంతో కలుపుకొని 2600/- రూపాయలు,, సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ డిపో మేనేజర్ కందుకూరు 9959225698 , మార్కెటింగ్ కోఆర్డినేటర్ 7382889870.

## రోడ్డెక్కిన అంగన్వాడీలు



**కొండేపి, కలంకౌంటర్ :** కొండేపిలో తమ కనీస వేతనాలు పెంచాలంటూ.. 48 రోజులుగా నిరసన తెలియజేస్తుంటే ప్రభుత్వం పట్టించుకోకపోవడం అంటూ టంగుటూరు పొదిలి జాతీయ రహదారిపై బయటయించి నిరసన తెలిపారు. రహదారిపై ట్రాఫిక్ అంతరాయం ఏర్పడడంతో. అధికారులు పొరవ తీసుకొని సర్ది చెప్పడంతో. తిరిగి దీక్షా శిబిరం లోకి వెళ్లి నిరసన తెలిపిన అంగన్వాడీ వర్కర్లు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీలు మానవహారం నిర్వహించారు. నియోజకవర్గంలోని అంగన్వాడీలందరూ పాల్గొన్నారు.





# రాష్ట్ర వ్యాప్తంగా కళాకారులకు గుర్తింపు కార్డులు అందజేసిన రాష్ట్ర మంత్రి ఆర్ కే రోజా తదితరులు..

–విజయవాడ,కలంకౌంటర :

# ఏజన్సీలో లేటరైట్ తవ్వకాల ముసుగులో బాక్సైట్ తవ్వకాలు

(మొదటిపేజీ తరువాయి)

184 మొబైల్ టవర్లు ఏర్పాటు చేశాం..రూ.500 కోట్లతో అల్లూరి మ్యూజియం నిర్మాణం తలపెడితే నిర్వీర్యం చేశాడు.

**లేటరైట్ పేరుతో జగన్ బాక్సైట్ తవ్వకాలు..** ఏజెన్సీలో బాక్సైజ్ ఉంది..తవ్వడానికి వీలు లేదని నేను ఆనాడో చెప్పా. ఇప్పుడు జగన్ లేటరైట్ ముసుగులో బాక్సైట్ తవ్వుతున్నారు. టీడీపీ ఎమ్మెల్యేలు పోరాడితే వారిపై కేసులు బనాయించారు. బాక్సైట్ తవ్వకాలు చేసి దాన్ని జగన్ కంపెనీ అయిన భారతీ సిమెంట్స్ కు పంపుతున్నారు. ఈ ప్రాంతంలో ఉన్న సహజ వనరులను జగన్, ఆయన మాఫియా దోచేస్తున్నారు. గిరిజన ప్రాంతంలో ఒక్క కి.మీ రోడ్డు వేసిన పాపాన పోలేదు. ఢోలీలపై గర్భిణులను తీసుకువస్తే స్థితికి తీసుకువచ్చారు. శృంగవరపు కోట చిట్టెంపాడుకు చెందిన గంగుల భార్య, బిడ్డ వైద్యం చనిపోయారు. మృతదేహాన్ని తీసుకువెళ్లడానికి అంబులెన్సు లేక స్కూటర్ పై ఇంటికి తీసుకెళ్లే పరిస్థితి వచ్చిందంటే ఎంత అవమానం.? జగన్ నొక్కే బటన్ వల్ల ఏమైనా లాభం వచ్చిందా? ఆయన నొక్కేది బొక్కుడు బటనే.

**సరుకుల ధరల పెంపుతో నడ్డి విరుస్తున్నాడు..** జగన్ ప్రభుత్వంలో నిత్యావసర సరుకుల కొనలేని దుస్థితి. రేట్లు పెంచేసి పేదల నడ్డి విరు- స్తున్నాడు. టీడీపీ ప్రభుత్వంలో వంటగ్యాస్ రూ.780 ఉంటే ఇప్పుడు రూ.1,100లకు చేరింది. ఆడబిడ్డలందరూ వంటగ్యాస్ పక్కన పెట్టి మళ్లీ కట్టెల పొయ్యి వాడే పరిస్థితి తీసుకొచ్చారు. ఆధునిక యుగం నుండి రాతియుగంలోకి పోయే పరిస్థితి వచ్చింది. కరెంటు ఛార్జీలు ఒకప్పుడు రూ.200 ఇప్పుడు రూ.1,000 చేశారు. ఫైబర్ నెట్ ద్వారా రూ.149కే ఇంటర్ నెట్, అందించాం..దాన్ని రూ.350 చేశారు. మద్యంతో దోచేస్తున్నాడు. ఒకప్పుడు నాణ్యమైన మద్యం రూ.70 ఇప్పుడు రూ.250 చేశారు. జగన్ తెచ్చిన కల్తీ మద్యం తాగి 35 లక్షల మంది అనారోగ్యం పాలయ్యారు. 30 వేల మంది చనిపోయారు. మూడు రాజధానులంటూ మోసం చేస్తున్నారు. విశాఖపట్నం అంటే ప్రేమ అని చెప్పాడు.. విశాఖపట్నంలో ఉన్న భూములు, ఆస్తులపైనే ప్రేమ. రిషికొండకు గుండు కొట్టి కేజీఎఫ్ మాదిరిగా చేస్తున్నారు. పోలవరాన్ని పూర్తి చేస్తానని గోదావరిలో ముంచేశారు. నాపై నమ్మకంతో నాడు 7 మండలాలు తెలంగాణ నుంచి ఏపీకి వచ్చారు..వారికి న్యాయం చేసే బాధ్యత నాది. పోలవరం ముంపు మండలాలకు ప్రత్యేకంగా ఒక జిల్లా పెట్టి ఆదుకునే బాధ్యత టీడీపీది. టీడీపీ హయాంలో 72 శాతం పోలవరాన్ని పూర్తి చేశాం. కానీ ఈ ప్రభుత్వం వచ్చాక డయాఫ్రం వాల్ కొట్టుకుపోయేలా చేసింది.

**జన్మభూమి స్ఫూర్తితో దత్తతు తీసుకోవాలి..** కుటుంబ వికాసం అనే కొత్త కార్యక్రమాన్ని చేపట్టాం. దీన్ని నిమ్మకూరులో ప్రారంభించాం. నాడు జన్మభూమి స్ఫూర్తితో అరకును దత్తత తీసుకున్నా. జన్మభూమి స్ఫూర్తితో గిరిజన ప్రాంతంలో ఉన్నతస్థాయిలో ఉన్నవాళ్లు పేద కుటుంబాలను దత్తత తీసుకోవాలి. ప్రతి ఒక్క కుటుంబాన్నీ పైకి తీసుకువరావడం నా బాధ్యత. పేదరికం లేని కుటుంబాన్ని చూడటమే లక్ష్యం. ప్రతి కుటుంబాన్ని ఎందుకు లక్షలాది కారిగా చేయలేమో సవాలుగా తీసుకుంటాం. అందుకు విద్యపై ఎక్కువ ధ్యాసపెట్టాలి. గిరిజనులకు విద్యలో ప్రాధాన్యత ఇస్తే మరింత అభివృద్ధి చెందుతారు. వాణిజ్య పంటలు వేస్తే గిట్టుబాటు ధరలు ఇచ్చి అన్ని విధాలుగా ఆదుకునే బాధ్యత తీసుకుంటాం.

**జగనే పెత్తందారుడు..** కులం, మతం, ప్రాంతం తిండి పెట్టదు..మంచి పరిపాలన అందిస్తే పేదరికం పోతుంది. కులాలు, మతాల పేరిట మోసపోయే గిరిజనులు దీన్ని బలంగా నమ్మాలి. మిమ్మల్ని మోసం చేసేందుకు సీఎం మళ్లీ కొత్త వేశంలో వస్తాడు. నేను పెత్తందారుడుని అంటూ జగన్ కొత్తపదం పలుకుతున్నారు. 40 ఏళ్లుగా ఎన్టీఆర్, నేను మంచి పాలన అందించాలనే చూశాం. కానీ జగన్ రాజకీయాన్ని వ్యాపారంగా చేసుకొని పెద్ద ఎత్తున దోచేశారు. దేశంలో ఉన్న అందరి ముఖ్యమంత్రుల కంటే ధనికుడు ఈ జగన్. అందరి సీఎంల దగ్గరున్న సంపద కంటే జగన్ దగ్గరున్నదే ఎక్కువ. రూ.500 కోట్ల ఆస్తి కలిగిన ధనిక ముఖ్యమంత్రి ఈ పెత్తందారుడు. ఎవరైనా జగన్ కు వ్యతిరేకంగా మాట్లాడినా, రాసినా, తప్పని చెప్పినా పెత్తందారులంటాడు. ఈ అరాచక పాలన పోవాలి. జగన్ ఇంత డబ్బు ఎలా సంపాదించాడో వైసీపీ నాయకులు జగన్ నిలదీయాలి.

**జగన్ ఇంటికి వెళ్లడం ఖాయం..** జగన్ ఒక వైపు దోచుకుంటూ ఎమ్మెల్యే, ఎంపీలను బలిపశువులను చేస్తున్నాడు. అందుకే 90 మంది ఓడిపోతారని నిర్ణయానికి వచ్చి మార్చేస్తున్నారు. 175 మందిని మార్చినా జగన్ ఇంటి వెళ్లడం ఖాయం. అరకు ఎమ్మెల్యే పాల్గుణ మైనింగ్ దోచేస్తున్నాడు. ట్రైబల్ వెల్ఫేర్ ద్వారా నియోజకవర్గాలకు వచ్చే నిధుల్లో పర్సంటేజ్ లు తీసుకుంటున్నారు. అరకు ఎమ్మెల్యే 100 ఎకరాల క్వారీని బంధువులకు అప్పగించారు. పార్వతీపురం ఎమ్మెల్యే జోగారావు ఇళ్ల పట్టాల్లో అవినీతికి పాల్పడ్డాడు. మద్యం షాపుల్లో ఉద్యోగం కావాలన్నా లంచం కావాల్సిందే. సాలూరులో మంత్రి పీడిక రాజన్నదొర నియోజకవర్గాన్ని పీడిస్తున్నాడు. లెక్కలేనన్ని ఆస్తుల్ని కూడగట్టారు. టీడీపీ అధికారంలో ఉండుంటే గిరిజన విశ్వవిద్యాలయం ఈ పాటికి పూర్తి అయ్యి ఉండేది. రాయవాడ రిజర్వాయర్ లో ఆధునీకరణ పేరుతో పుష్పశ్రీవాణి దోచుకున్నారు. రంపచోడవరం ఎమ్మెల్యే ఎమ్మెల్సీ అనంతబాబుకు బినామీ. ఎస్సీ యువకుడు సుబ్రహ్మణ్యంను చంపి డోర్ డెలవరీ చేస్తే ఊరేగిపులు చేశారు. పాలకొండ ఎమ్మెల్యే.. అనకొండలా మింగిస్తున్నారు. ఇంటి నిర్మాణం కోసం రూ.3 కోట్ల ప్రభుత్వ సొమ్ము ఖర్చు పెట్టారు.

**ప్రతి ఇంటికీ సురక్షిత నీరు..** టీడీపీ అధికారంలోకి వస్తే ప్రత్యేక గ్రిడ్ ద్వారా ఇంటింటికీ సురక్షిత నీటిని అందిస్తాం. అరకు కేంద్రంగా టూరిజాన్ని ప్రమోట్ చేసి ఉపాధికి కల్పిస్తాం. పోలవరం ముంపు బాధితులను ఆదుకుంటాం. ఈ ఏజెన్సీలో ప్రతి గిరిజనున్ని పైకి తీసుకురావడానికి ప్రత్యేక ప్రణాళిక రూపొందిస్తాం. అంగన్వాడీలు 40 రోజుల ధర్నాలు చేస్తుంటే ప్రభుత్వం పట్టించుకోలేదు. అంగన్వాడీల న్యాయమైన సమస్యలు అధికారంలోకి వచ్చాక పరిష్కరిస్తాం. అరకులో వచ్చే ఎన్నికల్లో టీడీపీ విజయదుంధిబి మోగించాలి

# వాసవి క్లబ్ ఆధ్వర్యంలో శ్రీరాము ని అక్షితలు పంపిణీ



**కందుకూరు,కలంకౌంటర్ :** అయోధ్యలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన శ్రీరామ మందిరంలో సోమవారం నాడు జరగబోయే బాల రాముని ప్రాణ ప్రతిష్ట సందర్భంగా అయోధ్య శ్రీరామ క్షేత్ర తీర్థ ట్రస్ట్ వారు అందజేసిన విజయఅక్షితలు కందుకూరు వాసవి క్లబ్ లెజెండ్స్ వారి ఆధ్వర్యంలో కోవూరు రోడ్డు నందు ఇంటింటికి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వాసవి సత్ర సముదాయాల మీడియా చైర్మన్ చక్కా వెంకట కేశవరావు మాట్లాడుతూ శ్రీరాముని విజయ అక్షితలు ఇంటింటికి పంపిణీ చేయడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు.అదేవిధంగా వాసవి క్లబ్ పిఎస్టిలుగా బాధ్యతలు స్వీకరించిన తొలి రోజే మొదటి కార్యక్రమంగా రవ్వా శ్రీనివాసులు,ఇన్నమూరి శ్రీనివాసులు, చీదేళ్ళ కృష్ణ శ్రీరామ విజయ అక్షతలు పంపిణీ చేయడం వారి అదృష్టంఅని అన్నారు.ఈ అక్షతలు సోమవారం మధ్యాహ్నం బాల రాముని విగ్రహ ప్రాణ ప్రతిష్ట అనంతరం ఇంట్లోని అందరూ తలపై చల్లుకోవాలని,అదే రోజు సాయంత్రం ప్రతి ఇంట్లో ఐదు దీపాలను వెలిగించాలని,ఆరోజు ప్రతి ఒక్కళ్ళు సాంప్రదాయ దుస్తులు ధరించి భక్తి భావాలతో ఉండాలని వారికి వివరించారు.ఈ కార్యక్రమంలో నేరళ్ళ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# కందుకూరు వాసవి క్లబ్ లెజెండ్స్ ప్రెసిడెంట్ గా రవ్వా శ్రీనివాసులు

● ప్రధాన కార్యదర్శిగా ఇన్నమూరి శ్రీను, కోశాధికారిగా చీదెండ్ల కృష్ణ నియామకం




**కందుకూరు,కలంకౌంటర్ :** కందుకూరు వాసవి క్లబ్ లెజెండ్స్ 2024 ప్రెసిడెంట్ గా శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు రవ్వా శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శిగా ఇన్నమూరు శ్రీను, కోశాధికారిగా చీదెండ్ల కృష్ణ శనివారం బాధ్యతలు స్వీకరించారు. వనితా క్లబ్ ప్రెసిడెంట్ గా నటరాజకుమారి, ప్రధాన కార్యదర్శిగా నారాయణ సుకన్య నియమితులయ్యారు. వాసవి క్లబ్ డిస్ట్రిక్ట్ ఇన్చార్జి గుర్రం మంజుల కుమారి, జోన్ చైర్మన్ కోట వెంకటేశ్వర్లు నూతన కార్యవర్గానికి బాధ్యతలు అప్పగించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న వాసవి సత్ర సముదాయాల మీడియా చైర్మన్ చక్కా వెంకట కేశవరావు వాసవి క్లబ్ లెజెండ్స్ పి ఎస్ టి లను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరంతరం సేవా కార్యక్రమాల్లో ఉండే రవ్వా శ్రీనివాసులు టీం వాసవి క్లబ్ లెజెండ్స్ బాధ్యతలు స్వీకరించడం వల్ల సేవా కార్యక్రమాలు చాలా చక్కగా జరుగుతాయని అన్నారు. కందుకూరు వాసవి క్లబ్ లెజెండ్స్ కి మంచి పేరు తీసుకుని వస్తారని నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ మాజీ అధ్యక్షులు గుర్రం అల్లూరయ్య, ప్రసాద్తదితరులు పాల్గొన్నారు.

# అయోధ్యలో శ్రీరాముని విగ్రహ ప్రతిష్ట రోజున సెలవు కోరుతూ పాఠశాల యాజమాన్యానికి ఓ తండ్రి రాసిన లెటర్ వైరల్ అయింది

**అచ్చంపేట, కలంకౌంటర్ :** తెలంగాణలోని నాగర కర్నూలు జిల్లా అచ్చంపేటలో శ్రీ అయ్యప్ప స్వామి సేవ సమితి అధ్యక్షులు కపిలవాయి మహేష్ చారి తమ కుమారుడు చదువుతున్న శ్రీ చైతన్య పాఠశాల యాజమాన్యానికి సెలవు రాసిన లెటర్ శ్రీరామ భక్తులను ఆకట్టుకుంది. మహేష్ చారి రాసిన లెటర్ లోని సారాంశం శ్రీయుత గౌరవ శ్రీ చైతన్య స్కూల్ ఏడవ తరగతి క్లాస్ టీచర్ కు, ప్రిన్సిపాల్ గారికి వ్రాయునది.

అయ్యా!

తేది 22 -1- 24 సోమవారం నాడు మా పూర్వీకులు 500 సంవత్సరాల అయోధ్య కల సహకారం అవుతున్న వేళ మా కుటుంబ సభ్యులతో కలిసి పండగ చేసుకుంటున్నాము. మా కుటుంబ సభ్యులతో కలిసి ఆ యొక్క కార్యక్రమాన్ని టీవీ ద్వారా వీక్షిస్తాము కాబట్టి మా అబ్బాయిని స్కూల్ పంపియడం లేదు దయచేసి ఇట్టి విషయమై చర్య తీసుకోరాదు అని మేము లెటర్ రాసి స్కూల్ కి పంపించాము.

# హేమంత్ పుట్టినరోజు సందర్భంగా పేదలకు ఆహారం పంపిణీ



**కందుకూరు,కలంకౌంటర్ :** తటవర్తి సీతారామయ్య మనవడు తటవర్తి హేమంత్ పుట్టినరోజు సందర్భంగా విప్పగుంట రోడ్డు నందు ఉన్న పేదలకు, సంచార జాతుల వారికి ఆహారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వాసవి సత్ర సముదాయాల మీడియా చైర్మన్ చక్కా వెంకట కేశవరావు మాట్లాడుతూ పుట్టినరోజు సందర్భంగా పేదలకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం చేయడం, వారి ఆకలి తీర్చడం ఒక మంచి కార్యక్రమం అని అన్నారు. ఇలా మన ఇళ్లల్లో శుభకార్యాలు జరిగేటప్పుడు పేదవారి పేదవారి సేవ చేయడం దైవ సేవతో సమానమని అన్నారు. ఈ కార్యక్రమంలోవాసవి క్లబ్ ప్రెసిడెంట్ రవ్వా శ్రీనివాసులు, సెక్రెటరీ ఇన్నమూరి శీను, ట్రెజరర్ చీదెండ్ల కృష్ణ, హేమంత్ కుటుంబ సభ్యులు, చీదెండ్ల హరి తదితరులు పాల్గొన్నారు.

# వికలాంగుని వినతి పత్రాన్ని స్వీకరించిన సబ్ కలెక్టర్ విద్యాధరి



**కందుకూరు,కలంకౌంటర్ :** కందుకూరు సబ్ కలెక్టర్ కార్యాలయానికి శనివారం పింఛను కావాలనీ సబ్ కలెక్టర్ విద్యాధరికి వినతి పత్రాన్ని అంద జేసిన వికలాంగుడు. వికలాంగుడి వద్ద కు వెళ్లి సబ్ కలెక్టర్ విద్యాధరి వికలాంగుని వద్ద కూర్చుని వారి సమస్యను అడిగి తెలుసుకుని ఆ వికలాంగునికి పింఛను వచ్చేందుకు కృషి చేస్తానని సబ్ కలెక్టర్ వికలాంగునికి తెలిపారు.

# శ్రీరంగనాథస్వామిని దర్శించుకున్న ప్రధాని మోదీ

**న్యూఢిల్లీ,కలంకౌంటర్ :** భూలోక వైకుంఠంగా పేరొందిన శ్రీరంగనా థస్వామి ఆలయాన్ని ప్రధాని నరేంద్ర మోదీ శనివారం సందర్శిం చారు. సంప్రదాయ తమిళ వస్త్రధారణ ధోతి, అంగవస్త్రంతో ఆలయానికి వచ్చిన మోదీ.. స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ పూజారుల ఆశీర్వచనాలు అందుకున్నారు. ఆలయంలోని వివిధ దేవతామూర్తులను ప్రధాని దర్శించుకున్నారు. ప్రాంగణంలోని ఆలయ ఏనుగుకు మేత అందించి ఆశీర్వాదం తీసుకున్నారు. కావేరి, కొల్లిదామ్ నదుల మధ్య దీవిలో వెలిసిన వైష్ణవ మందిరమే శ్రీరంగనాథస్వామి ఆలయం.. ఇక్కడ మహావిష్ణువు శ్రీరంగనాథుడిగా భక్తుల పూజలు అందుకుంటున్నాడు. తమిళులు రంగనాథర్ గా స్వామిని భక్తితో కొలుచుకుంటారు.

# బాల రాముని విగ్రహ ప్రతిష్ట సందర్భంగా శ్రీ వీరాంజనేయ స్వామి ఆలయంలో హనుమాన్ చాలీసా - దేవకి



**కనిగిరి, కలంకౌంటర్ :** తేది 22/01/2024 అనగా సోమ వారం అయోధ్యలో జరుగుతున్నటువంటి బాల రాముడి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం సందర్భంగా కనిగిరి పట్టణంలోని రామాలయం వీధిలో ఉన్న శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానం నందు సోమవారం ఉదయం 10:30 నుండి హనుమాన్ చాలీసా 11 సార్లు చదవడం తదుపరి 12 గంటల నుంచి శ్రీ నామ రామాయణం, శ్రీరామ సంకీర్తనలు భక్తజనులుచే చదవబడును. తదుపరి ప్రసాద వినియోగ కార్యక్రమం జరుగును.అదేవిధంగా సాయంత్రం 7:00 గంటలకు మన దేవస్థానం గౌరవ అధ్యక్షులు, వాసవి సత్ర సముదాయాల జాతీయ అధ్యక్షులు దేవకి వెంకటేశ్వర్లు సూచనల మేరకు మన దేవస్థానం ప్రాంగణం అంత దీపోత్సవ కార్యక్రమం జరుగును .మహిళా భక్తులందరూ కూడా తమ వెంబడి ఒక ప్రమిదను ఒత్తులతో మీ ఇంటిలో పూజ చేసి వెలిగించుకొని దేవస్థానం వద్దకు తీసుకొని రాగలరు తదుపరి మనం చిన్న ఊరేగింపుగా మన దేవస్థానం నుంచి కొట్లబజార్ మీదుగా రామాలయం వద్దకు చేరుకొని శ్రీ సీతారాముల స్వామివారికి శేష వస్త్రాల సమర్పించి తిరిగి మన గుడికి చేరుకుంటాము.కావున భక్త జనులందరూ ఈ పై కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయవలసిందిగా శ్రీ వీరాంజనేయ దేవస్థానం కమిటీ తెలిపారు.



అయోధ్య లో రామ మందిరంలో రాముడి విగ్రహ ప్రాణ ప్రతిష్ట సందర్బంగా మచిలీపట్నం కోనేరు సెంటర్ లో హిందూ ఐక్యవేదిక ఆధ్వర్యంలో సీతారాములు కళ్యాణం కార్యక్రమం కు రావాలని గోల్డ్ ప్రిన్స్ అధినేత, ప్రముఖ పారిశ్రామిక వేత్త చలమలశెట్టి నరసింహారావు ను ఆహ్వానించిన హిందూ ఐక్యవేదిక ప్రతినిధులు.

–మచిలీపట్నం,కలంకౌంటర్ :

# హిందూ ఐక్యవేదిక ఆహ్వానం







**మచిలీపట్నం,కలంకౌంటర్ :** అయోధ్య లో రామ మందిరంలో రాముడి విగ్రహ ప్రాణ ప్రతిష్ట సందర్భంగా మచిలీపట్నం కోనేరు సెంటర్ లో హిందూ ఐక్యవేదిక ఆధ్వర్యంలో సీతారాములు కళ్యాణం కార్యక్రమం కు రావాలని వైసీపీ ఇంచార్జి పేర్ని కిట్టు, మేయర్ చిటికిన వెంకటేశ్వరమ్మ, డిప్యూటీ మేయర్ మాడపాటి విజయలక్ష్మిల ను ఆహ్వానించిన హిందూ ఐక్యవేదిక ప్రతినిధులు.

# దోచేది ఎక్కువ.. జనాలకు ఇచ్చేది తక్కువ

- గిరిజనుల సహజ సంపదను దోచుకునే వ్యక్తి జగన్
- ఆయన నొక్కే బటన్ ఒకటి..బొక్కే బటన్ ఒకటి
- అల్లూరి జిల్లా అరకులో నిర్వహించిన 'రా.. కదలి రా' బహిరంగ సభలో
- టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు





**అరకు,కలంకౌంటర్ :** ఎంతో ప్రత్యేకత కలిగిన అరకు కాఫీని ప్రపంచానికి పరిచయం చేయాలని టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు అన్నారు. దావోస్‌కు ఇప్పటికే అరకు కాఫీ రుచి చూపించామన్నారు. అల్లూరి జిల్లా అరకులో నిర్వహించిన 'రా.. కదలి రా' బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. టీడీపీ అరకు కాఫీని ప్రమోట్ చేస్తే వైసీపీ గంజాయిని చేస్తోందని విమర్శించారు. "గిరిజనుల పొట్టకొట్టే ప్రభుత్వం వైసీపీ . నమ్మించి గొంతు కోసిన వ్యక్తి జగన్. గిరిజన ప్రాంతాల్లోని ఉద్యోగాలు స్థానికులకే ఇవ్వాలని సంకల్పించా. నేను గతంలో ఇచ్చిన జీవో నెంబర్ 3ని ఎందుకు రద్దు చేశారో వైకాపా చెప్పాలి. సామాజిక న్యాయం చేస్తానని సీఎం గొప్పలు చెబుతున్నారు. జీవో నెంబర్ 3 రద్దు చేయడం సామాజిక న్యాయమా? మళ్లీ తెదేపా అధికారంలోకి రాగానే దానిని పునరుద్ధరిస్తాం. గిరిజనుల కోసం మేం 16 పథకాలు ప్రత్యేకంగా తీసుకొచ్చాం. వాటిని ఎందుకు రద్దు చేశారో జగన్ చెప్పాలి. గిరిజనుల పిల్లలు చదువుకోవడం ఆయనకు ఇష్టం లేదు. అందుకే ఎన్టీఆర్ విద్యోన్నతి పథకం రద్దు చేశారు. ప్రపంచంలో ఎక్కడ చదివినా గిరిజనులకు స్కాలర్‌షిప్పులు ఇస్తే.. దాన్నీ తీసేశారు. నైపుణ్యం కోసం శిక్షణ కేంద్రాలు పెడితే వాటినీ ఊడగొట్టారు. గిరిపుత్రిక కల్యాణ పథకాన్నీ రద్దు చేశారు. గిరిజనులకు 50 ఏళ్లకే పింఛన్ ఇచ్చిన ఘనత టీడీపీది. గిరిజనుల సహజ సంపదను దోచుకునే వ్యక్తి జగన్ అని చంద్రబాబు మండిపడ్డారు. గిరిజన ప్రాంతంలో ఎక్కడైనా రహదారి వేశారా? సకాలంలో వైద్యం అందక పోవడంతో చిట్టంపాడుకు చెందిన గర్భిణి చనిపోయారు. మృతదేహాన్ని ఇంటికి తీసుకుపోవాలంటే అంబులెన్స్ పంపలేదు. స్కూటర్‌పై ఎక్కించుకొని ఇంటికి తీసుకుపోవాల్సిన పరిస్థితి. ఆయన నొక్కే బటన్ ఒకటి..బొక్కే బటన్ ఒకటి. జగన్ దోచేది ఎక్కువ. జనాలకు ఇచ్చేది తక్కువ. విద్యుత్ ఛార్జీలు ఐదు రెట్లు పెంచేశారని చంద్రబాబు విమర్శించారు.

# అయోధ్య బాల రాముని విగ్రహ ప్రాణ ప్రతిష్ట సందర్భంగా ఆలయాల శుద్ధి కార్యక్రమంలో పాల్గొన్న దేవకి






**కనిగిరి,కలంకౌంటర్ :** తేదీ 22-01-24 సోమవారం అయోధ్యలో జరిగే బాల రాముని విగ్రహ ప్రాణ ప్రతిష్ట సందర్భంగా కనిగిరి పట్టణంలోని వీరాంజనేయ స్వామి దేవస్థానం శుద్ధి చేసే కార్యక్రమం, ఇంటింటికి జైశ్రీరామ్ కార్యక్రమంలో వాసవి సత్ర సముదాయాల అధ్యక్షులు దేవకి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేవకి మాట్లాడుతూ బాల రాముని విగ్రహ ప్రాణ ప్రతిష్ట రోజున కనిగిరి పట్టణంలోని వీరాంజనేయ స్వామి ఆలయం వద్ద, బొడ్డు సావిడి వద్ద ఉన్న శ్రీ రామాలయం వద్ద హనుమాన్ చాలీసా కార్యక్రమం, తీర్థ ప్రసాదాలు పంపిణీ కార్యక్రమం వైభవంగా జరుగుతుందని దేవకి వెంకటేశ్వర్లు తెలిపారు. బాల రాముని ప్రతిష్టా కార్యక్రమం మనమందరం ప్రత్యక్ష ప్రసారాల ద్వారా వీక్షించడం మన పూర్వజన్మ సుకృతం అని అన్నారు. ఇలాంటి బృహత్తర కార్యక్రమం జరిగే సమయంలో మనమందరం ఉండటం మన అదృష్టంగా భావిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ రామకృష్ణ, ప్రసన్నాంజనేయులు, పైడిమర్రి కృష్ణ, ఉప్పాల సుబ్బారావు, డీఎస్పీ శ్రీనివాసరావు, రాచపూడి వెంకటేశ్వరరావు, వీరయ్య, బచ్చు వెంగయ్య తదితరులు పాల్గొన్నారు.

**-రవికుమార్,9346935672**

# మహాసభ అధికార ప్రతినిధి గా చక్కా చెన్నకేశవరావు

- అధికార ప్రతినిధి ఏ.పి. ఆర్య వైశ్య మహా సభ

**గుడివాడ,కలంకౌంటర్ :** ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ అధికార ప్రతినిధి గా గుడివాడ కు చెందిన చక్కా చెన్నకేశవరావు ను నియమిస్తూ ఉత్తర్వులు అందజేసిన మహాసభ రాష్ట్ర అధ్యక్షులు చిన్ని రామ సత్యనారాయణ. చిత్రంలో కృష్ణా జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు సన్నిధి సాయి.



# వాసవి క్లబ్స్ ప్రమాణ స్వీకారానికి ఆహ్వానం





**మచిలీపట్నం కల్చరల్,కలంకౌంటర్ :** మచిలీపట్నం లో 22 వ తేదీ శ్రీపాద ఫంక్షన్ హాల్ లో జరిగే వాసవి క్లబ్, వాసవి వనిత క్లబ్, వాసవి కపుల్స్ క్లబ్ ల ప్రమాణ స్వీకార కార్యక్రమానికి అర్బన్ బ్యాంక్ చైర్మన్ పల్లపోతు సుబ్రహ్మణ్యేశ్వరరావు,కలం కౌంటర్ దినపత్రిక అధినేత రవికుమార్ ను ఆహ్వానించిన వాసవి క్లబ్ ప్రతినిధులు శ్రీకాకోళపు రేణుకా రాణి, అన్నం అశోక్ కుమార్, ఉడత్తు శ్రీనివాసరావు, జయవరపు ప్రసాద్, తమ్మన అనురాధ, దివ్య,శ్రీదేవి తదితరులు.

Machilipatnam vani sweets
వాణి స్వీట్స్
మచిలీపట్నం
నోరూరించే స్వీట్స్... వినాయక చవితి... దసరా...
దీపావళి... సంక్రాంతి... క్రిస్మస్... ఇలా అన్ని పండుగలకు
స్పెషల్ స్వీట్స్... ఫ్రెష్‌గా లభించును
నాణ్యత... నమ్మకంలో... నెంబర్ 1



బందరు లడ్డు... హల్వా...
ఎన్నెన్నో రకాల స్వీట్స్‌కు ఫేమస్



ఫోర్ట్‌రోడ్ | బలరామునిపేట, మచిలీపట్నం.

Printed,Published and owned by Chitta Vasavidevi Printed at Rama Offset Printers, 7th ward, Ponnuru, Guntur District-522 124 Andhra Pradesh and Published at 7th ward, Ayyappa Nagar, Ponnuru-522 124, Guntur District. Andhra Pradesh. Editor : Chitta Vasavidevi. RNI No.APTEL/2016/69464, Phone No.9346935672, kalamcounter@gmail.com